# Report on Swachhata Pakhwada on 13-09-2019

An event organized on the occasion of "Swachhata Pakhwada(Hygienic Day)" on 13th September, 2019 at ZPHS- Kurabalakota by MITS NSS Unit.

The NSS team conducted competitions like Painting, Skit, debates and elocution for the students in the morning session. The spirit of the students is appreciable. The young power participated enthusiastically and their skills were amazing. Children performed a skit with mono actions on the concept "Save Trees- Save Life" which attracted everyone with their innocence and the entire panel was delighted to see it. One more amazing skit was performed by children on "Defecation in open areas" which touched everyone's heart. The whole panel and also NSS team was inspired by them.

The valedictory of the program is at afternoon session, The attraction of the dais are Dr.G. Sada Shiva- Vice Principal- Admissions, Mr.C.Narasimha.--NSS Program Officer, Mrs. Triveni- H.M of ZPHS-kurabalakota, Mr. Chandra Sekhar - Senior faculty of ZPHS-kurabalakota. All the dignitaries created awareness among students about the importance of health and hygiene in their lives. The charms of ZPHS are dynamic and attentive in grasping the information which the delegates and NSS volunteers had delivered them on that auspicious event. Every volunteer was astonished to see the energy levels of students which set at the top of their. MITS NSS Unit provided a great chance for high school children to come forward and share the knowledge without any fear. It is a wonderful opportunity where students come out of the comfort zone and come forward to face the people. Finally the panel distributed the prizes for the winners in different events. In this 250 NSS volunteers and 350 School Students attended & Benefited

Submitted by

C.Narasimha

NSS-Program Officer.

# హైస్కూల్‌లో స్వచ్ఛతా కార్యక్రమంపై పోటీలు



కురబలకోట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం కురబలకోట హైస్కూల్‌లో స్వచ్ఛతా పక్కావాడ కార్యక్రమంపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరిశుభ్రత గురించి పోటీలు నిర్వహించారు. శుభ్రతపై వ్యాసరచన, చిత్రలేఖనం, చర్చాపోటీ, నాటికలను పాఠశాలలో విద్యా ర్థులకు నిర్వహించారు. విద్యార్థులు ఈ ఆటల పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సదాశివ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చేతులను పరిశుభ్రంగా ఉంచుకు నేందుకు అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కురబలకోట హైస్కూల్‌లో స్వచ్ఛతా కార్యక్రమం

కురబలకోట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : కురబలకోట హైస్కూల్‌లో స్వచ్ఛతా పక్కావాడ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైస్కూల్ విద్యార్థులు పాఠశాల ఆవరణంలోని చెత్తాచెదారాన్ని తొలగించారు. ముండ్ల కంపలను తొలగించారు. పాఠశాల ఆవరణంలో విద్యార్థులచే మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ద్వారకనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జడ్పీ హైస్కూల్‌లో 'స్వచ్ఛత ప్రక్కవాడ'

**కురబలకోట సెప్టెంబర్ 13 (ప్రభ న్యూస్)** మండలంలోని అంగళ్ళు వద్ద గల మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల వారు కురబలకోటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛత ప్రక్కవాడ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత రోజు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి పోటీలను నిర్వహించారు. శుభ్రత గురించి వ్యాసరచన, చిత్రలేఖన, డిబెట్ మరియు నాటికలనుపాఠశాలలోనివిద్యార్థులకునిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. సదాశివ ప్రసాద్ మాట్లాడుతూ మంచి అలవాట్లు, చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవడం లాంటి అంశాలను వివరించారు. వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను గురించి కూడా వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు త్రివేణి మాట్లాడుతూ మిట్స్ కళాశాల వారు వారి సమయాన్ని వెచ్చించి తమ పాఠశాలలో ఇంత మంచి కార్యక్రమం నిర్వహించారని వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించిన మిట్స్ కళాశాల వారికి అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మిట్స్ కళాశాల యన్‌యస్‌యస్ కో ఆర్డినేటర్ నరసింహ, పాఠశాల అద్యాపకులు శ్రీనివాసులు, చంద్రశేఖర, సునిత, సయ్యద్ బేగ్, ప్రసాద్, మిట్స్ యన్‌యస్‌యస్ విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ జి. సదాశివ ప్రసాద్

epaper.eenadu.net



స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సదాశివప్రసాద్

# విద్యార్థి దశ నుంచే స్వచ్ఛతపై మక్కువ చూపాలి

**తంబళ్లపల్లె, న్యూస్‌టుడే:** ఆరోగ్యవంతమైన శరీరాన్ని బాల్యం నుంచే, ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే క్రమం తప్పకుండా మలచుకోవాలని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సదాశివప్రసాద్ పేర్కొన్నారు. స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమాన్ని శుక్రవారం మిట్స్ కళాశాల ఆధ్వర్యంలో కురబలకోట ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించే చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. స్వచ్ఛతపై విద్యార్థులకు వివిధ రకాల పోటీలు, నాటకాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ నరసింహ, విద్యార్థులు, అధ్యాపకులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని త్రివేణి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, చంద్రశేఖర్, సునీత, సయ్యద్‌బేగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

Date : 14/09/2019 EditionName : ANDHRA PRADESH
( CHITTOOR, THAMBALLAPALLE ) PageNo : Page 02

# మిట్స్‌లో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత డే

**విశాలాంధ్ర– మదనపల్లె :** మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల వారు స్థానిక కురుబలకోటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వ వారు ప్రవేశ పెట్టిన స్వచ్ఛ త పక్కవాడ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత డేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరిశుభ్రత గురుంచి పోటీలను నిర్వహించడం జరిగింది. శుభ్రత గురుంచి వ్యాసరచన, చిత్రలేఖనం, చర్చ పోటీ (డిబేట్) మరియు నాటికలను పాఠశాలలోని విద్యార్థులకు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.జి.సదాశివ ప్రసాద్ మాట్లాడుతూ పరిచయం చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని త్రివేణి మాట్లాడుతూ మిట్స్ కళా




శాల వారు వారి సమయాన్ని తమ పాఠశాల విద్యార్థులకు కేటాయించి శుభ్రత పై పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యెన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ నరసింహ, పాఠశాల అధ్యాపకులు శ్రీనివాసులు, చంద్ర శేఖర్, సునీత, సయ్యద్ బేగ్ మరియు ప్రసాద్, మిట్స్ యెన్.ఎస్.ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.


MADANAPALLE INSTITUTE OF
TECHNOLOGY & SCIENCE
UGC - AUTONOMOUS
www.mits.ac.in
by : NSS


MADANAPALLE INSTITUTE OF
TECHNOLOGY & SCIENCE
UGC - AUTONOMOUS
Madanapalle - 517 325, Chittoor Dist,
MHRD
MITS NSS


MADANAPALLE INSTITUTE OF
TECHNOLOGY & SCIENCE
UGC - AUTONOMOUS
Madanapalle - 517 325, Chittoor Dist, Andhra Pradesh, India
MHRD
Swachhata
Pakhwada
Personal Hygiene Day | 13th Sep
NATIONAL SERVICE SCHEME
Celebrating
National